క్లుప్తంగా

నేడు బీజేపీ నియోజకవర్గ స్థాయి సమావేశం

మిర్యాలగూడ టౌన్ : బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని ఈనెల 6న పట్టణంలోని నందిపాడులో బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని ఈనెల 6న పట్టణంలోని నందిపాడులో గల బృందావన్ గార్డెన్‌లో నిర్వహిస్తున్నట్లు ఆ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బాణావత్ రతన్‌సింగ్ అన్నారు. ఆదివారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బీజేపీ జిల్లా ఇన్‌చార్జ్ ఆర్. ప్రదీప్‌కుమార్, మిర్యాలగూడ పాలక్, ప్రముఖ సినీ నటి కవిత, ప్రభారి గోగిరెడ్డి లచ్చిరెడ్డి, రాష్ట్ర నేత సాధినేని శ్రీనివాస్‌రావులు హజరవుతున్నార న్నారు. పట్టణ, మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, వివిధ మోర్చాల అధ్యక్ష, కార్యదర్శులు, శక్తి కేంద్రాల ఇంచార్జీలతో పాటు పలు ప్రజా సంఘాల బాధ్యులు కూడా ఉదయం 11గంటలకు తప్పక హజరు కావాలని కోరారు.

మాల మహానాడు మండల కమిటీ ఏర్పాటు

కొండమల్లేపల్లి : మాల మహానాడు మండల కమిటీలను ఎన్నుకోనున్నట్లు ఆ సంఘం దేవరకొండ డివిజన్ అధ్యక్షుడు యేకుల సురేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 6న నేరెడుగొమ్ము, 7న దేవరకొండ, కొండమల్లేపల్లి, 9న నాంపల్లి, 10న చందంపేట, 11న డిండి మండల కమిటిలను ఎన్నుకోనున్నట్లు తెలిపారు. మాల మహానాడును బలోపేతం చేసే దిశగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.

కోమటిరెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

మిర్యాలగూడ టౌన్ : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ చెరుకు సుధాకర్, కుమారుడు డాక్టర్ సుహాస్‌కు ఫోన్ చేసి తన అభిమానులు మిమ్మల్ని చంపుతారని వంద వెహికిల్స్‌లలో తిరుగుతున్నారని పేర్కొన్న భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ కోరారు. ఆదివారం స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ డబ్బు, అగ్ర కుల హంకారంతో భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలంగాణ ఉద్యమకారుడు, తెలంగాణ పీసీసీ ఉపాధ్యక్షులు చెరుకు సుధాకర్ గౌడ్‌ను చంపుతానని బెదిరించడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వాఖ్యలను తెలంగాణ ఉద్యమకారులు తీవ్రంగా ఖండించాలన్నారు.

అక్రమంగా నల్లమట్టి తరలిస్తున్న టిప్పర్ పట్టివేత

చింతపల్లి : అనుమతులు లేకుండా అక్రమంగా రాత్రి సమయాల్లో నల్ల మట్టిని తరలిస్తున్న టిప్పర్ వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్‌ఐ రమేశ్ తెలిపిన ప్రకారం.. శనివారం రాత్రి నాంపల్లి మండలం పస్నూరు చెరువు నుంచి రాత్రి సమయాల్లో అనుమతులు లేకుండా హైదరాబాద్‌కు నల్ల మట్టిని తరలిస్తుండడంతో చింతపల్లి సాయిబాబా దేవాలయం సమీపంలో స్థానికులు పట్టుకొని పోలీసులకు అప్పజెప్పారు. 20రోజుల నుంచి రాత్రి పగలు తేడా లేకుండా అక్రమంగా నల్లమట్టి తరలిస్తున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. వెంకటంపేట గ్రామం మీదుగా హైదరాబాద్‌కు పదుల సంఖ్యలో టిప్పర్ వాహనాల ద్వారా నల్లమట్టిని తరలిస్తుండడంతో గ్రామంలోని రోడ్లు పూర్తిగా ధ్వంసం అవుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. స్వాధీనం చేసుకున్న టిప్పర్ వాహనాన్ని మైనింగ్ అధికారులకు అప్పజెప్పినట్లు ఎస్‌ఐ తెలిపారు.

దేవాలయాల అభివృద్ధికి ప్రాధాన్యం

గుర్రంపోడు : తెలంగాణ ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తుందని జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షుడు మంచికంటి వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మండలంలోని ఆరెగూడెం గ్రామంలో తిరుమలనాథ స్వామి వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. తిరుమలనాథ స్వామి గుట్టపైకి రోడ్డు మార్గాన్ని ఎమ్మెల్యే నోముల భగత్ దృష్టికి తీసుకవచ్చి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం దేవాలయ గదులు నిర్మించిన దాత మోహన్‌రెడ్డిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గజ్జెల చెన్నారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆవుల వెంకన్న, నాయకులు రామగిరి చంద్రశేఖర్‌రావు, వెలుగు రవి, కుప్ప పృథ్వీరాజ్, సర్పంచ్ మామిడి అశోక్, సల్వాది నగేష్ , ఎంపీటీసీ పురం హేమలత వేణు, మేడి వెంకన్న, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యత పాటించాలి

చందూరు : గ్రామాల్లో వేసే సీసీ రోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని బంగారిగడ్డ గ్రామంలో వేస్తున్న సీసీ రోడ్డును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ప్రతి వీధిలో సీసీ రోడ్లు వేయిస్తున్నామన్నారు. ఆయన వెంట సర్పంచ్ పల్లె వెంకటేశ్‌గౌడ్, బీఆర్‌ఎస్ కార్యకర్తలు ఉన్నారు.

రాంగ్‌రూట్ ప్రయాణం.. ప్రమాదం

- నార్కట్‌పల్లి – అద్దంకి బైపాస్‌పై అడ్డగోలుగా వెళ్తున్న వాహనదారులు
- రోడ్డుపై నిలుపుతున్న భారీ వాహనాలు
- జరిమానా విధించినా మారని పరిస్థితి


రాంగ్‌రూట్లో ప్రయాణిస్తున్న వాహనాలు

మిర్యాలగూడ అర్బన్ : రోడ్డు ప్రమాదాలు జరగకుండా పోలీసులు, రోడ్డు భద్రతా అధికారులు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా వాహనదారులు మాత్రం నిబంధనలు ఉల్లంఘిస్తున్నారు. వారి అజాగ్రత్తతో నిత్యం ఎదో ఒక చోట ప్రమాదాలు చోటుచేసుకుంటూనే ఉంటున్నాయి. రోడ్డు దాటుతున్న క్రమంలో, వాహనాలను మరో వాహనం ఓ వర్‌టేక్ చేస్తున్న క్రమంలో కొన్ని ప్రమాదాలు అవుతుంటే ఎక్కువగా రాంగ్ రూట్లో ప్రయాణించే క్ర మంలో అయ్యే ప్రమాదాలు ఎక్కువగా అవుతున్నాయని పోలీసులు సైతం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నార్కట్‌పల్లి– అద్దంకి రోడ్డుపై..

పట్టణంలో ప్రధాన రోడ్లపై రాంగ్‌రూట్లో ప్రయాణిస్తూ ప్రమాదాలకు కారణమవుతున్నారు. పట్టణంలో నార్కట్‌పల్లి– అద్దంకి రహదారి పై తరుచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ రోడ్డుపై అన్నపురెడ్డిగూడం మాత్రమే రోడ్డు దాటేందుకు యూ టర్న్ మార్గం ఉంది. అక్కడి నుంచి మధ్యలో ఏడుకోట్లతండా వరకు ఎక్కుడా యూ టర్న్ లేదు. దీంతో మధ్యలో అనేక రైస్ మిల్లులు, వాటికి వచ్చే ధాన్యం లోడులు, రైస్ తరలించే లారీలు ఎక్కువ శాతం రాంగ్ రూట్లోనే ప్రయాణించాల్సి వస్తుంది. దీంతో ఒక్కోసారి ఎదురుగా వచ్చే వాహనాలను ఢీ కొట్టి ప్రమాదాలకు కారణమవుతున్నాయి. అంతే గాకుండా నందిపాడు రోడ్డు, చిల్లాపురం రోడ్డు, చింతపల్లిరోడ్డు వంటి ప్రాంతాలలో సైతం రాంగ్ రూట్లో ప్రయాణించే వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. రాంగ్‌రూట్ ప్రయాణాలకు తోడు బైపాస్ రోడ్లపై ఉన్న ప్రధాన దాబాల సమీపంలో భారీ ట్రక్కులు, లారీలు రోడ్లపైనే నిలుపుతుండటంతో ఆ రోడ్డుపై వేగంగా వచ్చే వాహనాలు ముందు నిలిపి ఉంచిన వాహనాలను గమనించకుండా రావడంతోనూ ప్రమాదాలు జరుగుతున్నాయి.

అజాగ్రత్తతోనే ప్రమాదాలు



అజాగ్రత్తతోనే ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి. రాంగ్ రూట్లో వచ్చే వారిని గుర్తించి వారికి కౌన్సెలింగ్ ఇస్తున్నాం. జరిమానా విధించి రాంగ్ రూట్ ప్రయాణాలను అడ్డుకుంటున్నాం. దాబాల వద్ద వాహనాలు నిలిపితే ఆ వాహనాదారులకు కూడా ప్రమాదాలపై అవగాహన కల్పించడంతో పాటు జరిమానాలు విధిస్తున్నాం. ట్రాఫిక్ నిబంధనల ప్రకారం ప్రతి ఒక్క వాహనాదారుడు నడుచుకోవాలి. నిబందనలకు విరుద్ధంగా వాహనాలను నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు.

–కోటేష్, ట్రాఫిక్ ఎస్‌ఐ, మిర్యాలగూడ

జాగ్రత్తలు తీసుకుంటున్నా..

పట్టణంలోని బైపాస్ రోడ్డులో ప్రమాదాల నివారణకు పోలీసులునేక చర్యలు చేపడుతున్నారు. ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి హెచ్చరిక బోర్డులు, లబ్బర్ రాడ్స్ పెట్టడంతో పాటు రోడ్డుపై నిరంతరం గస్తీ తిరుగుతున్నారు. రాంగ్‌రూట్లో వచ్చే వాహనాదారులకు పోలీసులు కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు అలా వచ్చే వారికి జరిమానా సైతం విధిస్తున్నారు.

ఏకే ఫౌండేషన్ సేవలు విస్తరించాలి

- పశుసంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్


స్టడీ మెటీరియల్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి శ్రీనివాస్‌యాదవ్

తిరుమలగిరి(నాగార్జునసాగర్): మారుమూల గ్రామీణ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువత ప్రభుత్వ కొలువులు పొందేందుకు ఉద్దేశించి ఏ.కే.ఫౌండేషన్ చేపడుతున్న సేవలను మరింత విస్తరించాలని రాష్ట్ర పశుసంవర్ధక, ఫిషరీస్, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఆకాంక్షించారు. ఏ.కే. ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ అనిల్‌కుమార్ ప్రభుత్వ పోటీ పరీక్షల ఉద్యోగాలకు సన్నద్ధమవుతున్న యువతకు స్టడీ మెటీరియల్ అందించేందుకు తయారు చేసిన పుస్తకాలను ఆదివారం హైదరాబాద్‌లోని ఆయన ఛాంబర్‌లో ఆవిష్కరించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద విద్యార్థులకు చదువుపై అవగాహన కల్పించడంతో పాటు, ఉద్యోగాలకు సన్నద్ధమవుతున్న యువతకు మోటివేషనల్ తరగతులను నిర్వహిస్తు ప్రోత్సహిస్తున్న అనిల్‌కుమార్‌ను అభినందించారు. గ్రూప్–3, గ్రూప్–4 పరీక్షలకు సన్నద్ధమవుతున్న నిరుద్యోగులకు ఉచితంగా స్టడీ మెటీరియల్‌ను అందించటం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎస్‌బీసీ ప్రాజెక్టు డీఏఓ రవీందర్‌రెడ్డి, గౌరైల కాపరుల సంఘం అధ్యక్షుడు మన్నెం శ్రీనివాస్‌యాదవ్, ఐబీఎం సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మాదగోని మల్లికార్జున్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ గదులు ప్రారంభించిన ఎమ్మెల్సీ


గదుల నిర్మాణ దాత మోహన్‌రెడ్డిని సన్మానిస్తున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

గుర్రంపోడు : మండలంలోని ఆరెగూడెం గ్రామంలో ఆదివారం నిర్వహించిన తిరుమలనాథస్వామి వార్షికోత్సవ ఉత్సవాల్లో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా గ్రామస్తుడు, దాత దైద మోహన్‌రెడ్డి సొంత డబ్బులు రూ.4లక్షలతో నిర్మించిన నూతన గదులను ఎమ్మెల్సీ ప్రారంభించారు. దేవాలయ గదులను నిర్మించిన దాత మోహన్‌రెడ్డిని ఎమ్మెల్సీ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గాలి సరితా రవికుమార్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కేవీ రామారావు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రావులపాటి భాస్కర్, స్థానిక సర్పంచ్ సల్వాది నగేష్, కోయగూరోనిబావి సర్పంచ్ అశోక్, రామలింగం, షేక్ మదార్‌షా, శ్రీను, లింగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, దస్రునాయక్, సైదులు, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నగేష్‌గౌడ్, సత్యనారాయణ, కిరణ్‌కుమార్, నర్సింహ్మారావు, వెంకటయ్య, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది


మిర్యాలగూడ టౌన్: విజేతలకు షీల్డ్‌ను అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి


చింతపల్లి : వెంకటంపేటలో క్రికెట్ పోటీలు ప్రారంభిస్తున్న ఎస్‌ఐ రమేశ్

మిర్యాలగూడ టౌన్ : క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. పట్టణంలోని రాజీవ్ గాంధీ స్టేడియంలో 20 రోజులుగా జరుగుతున్న మిర్యాలగూడ ప్రిమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంటుకు ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరిలో పట్టుదల, కృషి ఉంటే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగలుగుతామని అన్నారు. మొత్తం 36జట్లు పాల్గొన్నాయి. ఫైనల్‌లో ఆరాఫత్ క్రికెట్ క్లబ్ జట్టు–కేఎస్‌ఆర్‌యూ జట్టు పోటీపడ్డాయి. దీంతో ముందుగా బ్యాటింగ్‌కు దిగిన ఆరాఫత్ క్రికెట్ జట్టు 12 ఓవర్లలో 96 పరుగులు చేయగా ఆ తరువాత బ్యాటింగ్‌కు దిగిన కేఎస్‌ఆర్‌యూ జట్టు 96 పరుగులు చేసి విజేతగా నిలిచింది. ఈ విజేతలకు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ప్రథమ బహుమతి కేఎస్‌ఆర్‌యూ జట్టు విజేతలకు మెడికల్ అసోసియేషన్ అధినేత రహమ్, అసర్ 60 వేలు , ద్వితీయ బహుమతి 30 వేలు ఎస్‌కె అక్రం స్పాన్సర్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రికెటర్లు అతిఫ్, లతీఫ్, శ్రీనివాస్, అబ్రర్, ఇర్ఫాన్, సోనూ, రష్లా, జీయాలున్నారు. అనంతరం రంగారెడ్డిని క్రికెట్ నిర్వహకులు ఘనంగా సత్కరించారు.

క్రీడలతో మానసికోల్లాసం

చింతపల్లి : గ్రామీణ ప్రాంత యువతకు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తామని ఎస్‌ఐ రమేశ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని వెంకటంపేట గ్రామంలో జాతర ఉత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాయితి జితేందర్‌రెడ్డి, ఉప సర్పంచ్ ధరనిపతి రమణారావు, పాండురగారావు, దాసరి శ్రీనివాస్‌యాదవ్, అంజయ్య, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

దేవరకొండ : మండలంలోని మానావత్‌తండాకు చెందిన పలువురు ఆదివారం దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి పార్టీ కార్యకర్తకు అండగా ఉంటామని హామీనిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముత్యాల సర్వయ్య, బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, ఏర్పుల గోవిందుయాదవ్, మోహనకృష్ణ, కుమార్, శోభన్, మహేశ్, రమేశ్ పాల్గొన్నారు.


పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

'మెడికో ప్రీతిది ముమ్మాటికీ హత్యే'


ప్రీతి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వివిధ సంఘాల నాయకులు

మిర్యాలగూడ టౌన్ : వరంగల్ జిల్లాలోని కేఎంసీ మెడికల్ కళాశాలలో పీజీ మొదటి సంవత్సరం చదువుతున్న ధరావత్ ప్రీతినాయక్‌ది ముమ్మాటికి హత్యేనని పలు కుల సంఘాల నాయకులు ఆరోపించారు. ఆదివారం పట్టణంలోని తెలంగాణ అమర వీరుల స్థూపం వద్ద వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో ప్రీతి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రీతి మృతి చెంది 10రోజులు అవుతున్నప్పటికీ నేటి వరకు కూడా నిందితులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. నిందితుడు సైఫ్‌ను ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో బంజార ఉద్యోగులు సంఘం జిల్లా అధ్యక్షులు మాలోతు దశరథనాయక్, యాదవ సంఘం నాయకులు మురళి యాదవ్, ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి నీలకంఠం నాయక్, కుమ్మరి సంఘం నాయకులు వెంకటయ్య, రవినాయక్, వినోద్ నాయక్, మంజునాయక్, సుబాషిరెడ్డి, బిక్షం గౌడ్, బంటు కిషన్, కార్తీక్, సైదానాయక్ పాల్గొన్నారు.

మాకు ప్రాణ హాని ఉంది.. రక్షణ కల్పించండి

- ఫ్ల కార్డులతో పోలీస్ అధికారులను వేడుకుంటున్న బాధితులు


ఫ్లకార్డులతో నిరసన వ్యక్తం చేస్తున్న బాధితులు

మిర్యాలగూడ టౌన్ : తమకు ప్రాణ హాని ఉందని, రక్షణ కల్పించాలంటూ ఆదివారం సరికొండ కృష్ణవేణి తన కుటుంబ సభ్యులతో కలిసి తన స్థలం వద్ద ఫ్ల కార్డుల ద్వారా పోలీసు అధికారులను వేడుకున్నారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలోని రవీందర్‌నగర్ కాలనీలో సర్వే నంబరు 211లో మాకు 7 కుంటల స్థలం ఉందని, ఆ స్థలంలో మున్సిపల్ అనుమతులతో రెండు గదుల ఇంటిని నిర్మించుకోగా గత నెల 27న సుమారు 60 మంది వరకు వచ్చి తాము నిర్మించుకున్న రెండు గదుల ఇంటిని, ప్రహరి గోడ, గేటు తదితర వాటిని పూర్తిగా ధ్వంస చేశారని, ఈ విషయంపై మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తిరిగి మరుసటి రోజుల మరో 30మంది వచ్చి మిగిలిన ఇంటిని పూర్తిగా ధ్వంసం చేయడంతో పాటు చంపుతామని బెదిరిస్తున్నారని, గతంలో ఇదే విషయంపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అప్పట్లో కొంత మందిపై కేసులు కూడా నమోదు చేశారని తెలిపారు. ఈ భూమిపై కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ కూడా ఉన్నప్పటికీ ఆక్రమంగా తమ భూమిలోకి ప్రవేశించారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు పూర్తి స్థాయిలో న్యాయం చేయాలని, నిర్మాణాలు కూల్చివేయడంతో సుమారు 5లక్షల రూపాయల వరకు నష్టం వాటిల్లిందని, ఆక్రమంగా ఇళ్లు కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు తమకు న్యాయం చేయకుంటే ఇదే స్థలం వద్ద కుటుంబ సభ్యులందరం కలిసి ఆమరణ నిరహార దీక్ష చేపడతామని పేర్కొన్నారు. ఈఫ్లకార్డులను ప్రదర్శించిన వారిలో సరికొండ రామకృష్ణంరాజు, ప్రీతం రాజు, వేణువర్ధన్‌రాజు, గీత, అమూల్య తదితరులున్నారు.

మృతుడి కుటుంబానికి డీసీసీ అధ్యక్షుడి పరామర్శ

మిర్యాలగూడ : వేములపల్లి మండలంలోని రావులపెంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం మృతిచెందగా విషయం తెలుసుకున్న డీసీసీ అధ్యక్షుడు కెతావత్ శంకర్‌నాయక్, టీపీసీసీ డెలిగేట్ మెంబర్ కృష్ణయ్యలు శ్రీనివాస్‌రెడ్డి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మాలి కాంతారెడ్డి, నాయకులు తంగెళ్ల సత్తిరెడ్డి, వెంకట్‌రెడ్డి, చల్లబొట్ల శ్రీనివాస్‌రెడ్డి, బొంగర్ల వినోద్, శ్రీనివాస్, కిరణ్, సునీల్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న డీసీసీ అధ్యక్షుడు

10నుంచి విగ్రహాల ప్రతిష్ఠాపన ఉత్సవాలు


పోస్టర్ ఆవిష్కరిస్తున్న గ్రామస్తులు

పెద్దవూర : మండలంలోని వెల్మగూడెం గ్రామంలో పలు దేవతామూర్తుల విగ్రహాలు, ధ్వజ స్తంభం ప్రతిష్ఠాపన ఉత్సవాలను ఈనెల 10వ తేదీ నుంచి 14వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆదివారం విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాల పోస్టర్లను గ్రామంలోని దేవాలయ ఆవరణలో ఆవిష్కరించి మాట్లాడారు. ఈ నెల 10న గ్రామ దేవతల విగ్రహాల ఊరేగింపు, 11న అఖండ దీపారాధన, యాగశాల ప్రవేశం, విగ్రహాల జలాధివాసం, 12న మూల మంత్ర హోమాలు, రాత్రి భజన కార్యక్రమం, 13న నాభిశిల యంత్రం, ముత్యాలమ్మ, ఈదమ్మ గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్ఠాపన, శివాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠలు, 14న బలిహరణం నిర్వహించనున్నట్లు తెలిపారు. విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీవీఎస్ రెడ్డి, సర్పంచ్ శ్రీను, హాలియా ఏఎంసీ వైస్ చైర్మన్ రామలింగయ్య, ఉపసర్పంచ్ శ్రీనివాసరావు, ధర్మారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, వెంకటయ్య, అంజయ్య, రామలింగయ్య, సత్యం పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

మిర్యాలగూడ అర్బన్ : ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఆరు ట్రాక్టర్లను వన్‌టౌన్ పోలీసులు పట్టుకున్న సంఘటన పట్టణంలో ఆదివారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. టూటౌన్ సీఐ రాఘవేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసకను తరలిస్తుండగా శివతేజ, సుదీర్‌కుమార్ ఎస్‌ఐ ల ఆద్వర్యంలో వాటిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఆరు ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్‌కు తరలించి ఆరుగురు ట్రాక్టర్ల యజమానుల తో పాటు ఆరుగురు డ్రైవర్లపై కేసు నమోదు చేసినట్లు సీఐ పేర్కొన్నారు.

డీఎస్‌ఏ ఆధ్వర్యంలో రక్త పరీక్షలు

దేవరకొండ : దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ (డీఎస్‌ఏ)ఆధ్వర్యంలో దేవరకొండ మెడికల్ ల్యాబ్స్ అసోసియేషన్ వారి సహకారంతో ఆదివారం దేవరకొండలోని స్పోర్ట్స్ అసోసియేషన్ భవనంలో ప్రత్యేక మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా రూ.3వేలు విలువ చేసే వివిధ రకాల రక్త పరీక్షలను రూ.699 నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌వీటీ మాట్లాడుతూ సోమవారం సైతం ఉదయం 7గంటల నుంచి 10గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్‌గౌడ్, కృష్ణకిశోర్, ఉమా మహేశ్వర్, రాపోలు నిరంజన్, విజయ్, కమల్, సైదిరెడ్డి, మదన్‌రెడ్డి, శ్రీనివాస్, వెంకట్ పాల్గొన్నారు.


రక్త నమూనాలు సేకరిస్తున్న ల్యాబ్ నిర్వాహకులు

దేవాలయాలు చరిత్రకు నిలయాలు


క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ మంగమ్మ

మిర్యాలగూడ : దేవాలయాలు చరిత్రకు నిలయాలని, జాతరలు తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలు అని జెడ్పీటీసీ ఇరుగు మంగమ్మ అన్నారు. ఆదివారం వేములపల్లి మండలంలోని ఆమనగల్లు గ్రామంలో వెలసిన శ్రీపార్వతీరామలింగేశ్వరస్వామి జాతర సందర్భంగా ఏర్పాటుచేసిన కబడ్డీ, కోలాట పోటీలను సీఐ సత్యనారాయణతో కలిసి ఆమె ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు గ్రామాల మధ్య, యువకుల మధ్య స్నేహసంబంధాలను పెంపొందిస్తాయన్నారు. క్రీడలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఈ జాతరు భక్తులందరూ విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వల్లంపట్ల ఝాన్సీ, వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని, ఎంపీటీసీ మేకల లలిత, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, దేవాలయ కమిటీ చైర్మన్ మేకల వెంకన్న, ఎస్‌ఐ కృపాకర్‌రావు, దేవరాజు, ధర్మకర్తలు, జయమ్మ, సంధ్య, అంజయ్య, వెంకన్న, సతీష్‌రెడ్డి, గురువారావు, భిక్షం పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే సీఎం కేసీఆర్ ప్రధాన లక్ష్యం


పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నార్కట్‌పల్లి : గ్రామాల అభివృద్దే ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రధాన లక్ష్యమని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. ఆదివారం మండలంలోని దాసరిగూడెం గ్రామంలో ఎస్‌డీఎఫ్ నిధులు రూ.20 లక్షల వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులకు జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డితో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభివృద్దే ధ్యేయంగా సీఎం పని చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండూరు శంకర్‌గౌడ్, సర్పంచ్ ఉప్పుల అనంతలక్ష్మిరాంరెడ్డి, ఉప సర్పంచ్ శంకర్, వెంకట్‌రెడ్డి, రేగట్టె నారాయణరెడ్డి, శాపల్లి సర్పంచ్ కర్నాటి ఉపేందర్, యల్లారెడ్డిగూడెం సర్పంచ్ మేడి పుష్పలతశంకర్, దాసరి సైదులు తదితరులున్నారు.

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

నల్లగొండ టౌన్ : జిల్లాలో లయన్స్ క్లబ్ సేవలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని లయన్స్ క్లబ్ కాన్సిట్యూషనల్ ఏరియా లీడర్ డి.సునిల్‌కుమార్ అన్నారు. ఆదివారం స్థానికంగా జరిగిన లయన్స్ క్లబ్ సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా గవర్నర్ తీగల మోహన్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జగిని భీమయ్య, బాబూరావు, ఎం. విద్యాసాగర్‌రెడ్డి, డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, శివప్రసాద్, గోలి అమరేందర్‌రెడ్డి, నేతి రఘుపతి, రామానుజాచార్యులు, డాక్టర్ మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సునిల్‌కుమార్

కేసీఆర్‌తోనే కుల వృత్తులకు పూర్వ వైభవం


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నల్లగొండ : తెలంగాణ తరహాలో దేశంలో కుల వృత్తులకు పూర్వ వైభవం రావాలంటే బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌తోనే సాధ్యమని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఎంబీసీ జాతీయ కన్వీనర్ కొండూరు సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆధునిక దోభీ ఘాట్ల నిర్మాణంపై జరిగిన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి రజకుల ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ముందుగా వీరనారి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రజక, నాయీబ్రాహ్మణులకు నెలకు 250 యూనిట్ల ఉచిత విద్యుత్ తోపాటు రూ.282 కోట్లతో 141 మున్సిపాలిటీల్లో ఆధునిక దోభీఘాట్లు నిర్మించామని తెలిపారు. అనంతరం సీడీపీ నిధులు రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న రజక సంఘం భవనానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, బీఆర్‌ఎస్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, రజక భవన నిర్మాణ కమిటీ అధ్యక్షుడు ఆమంచి అంజయ్య, కార్యనిర్వాహక అధ్యక్షుడు చిలుకరాజు చెన్నయ్య, కోశాధికారి దూదిగామ సత్తయ్య, కార్యవర్గసభ్యులు ఎలిజాల సత్తయ్య, పట్టు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలి

నల్లగొండ టౌన్ : కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, కుంభం కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక 43వ వార్డులో కట్టెల పొయ్యిపై వంటచేసి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కుంభం లక్ష్మమ్మ, కార్తీక్, నాయిన నర్సమ్మ, శ్యామల ప్రసన్న, జాన్‌రెడ్డి, శివమ్మ, విష్ణుమూర్తి, గోపాల్‌రెడ్డి, మణెమ్మ, పర్వతమ్మ, రాములు, బట్టు సత్తయ్య, నిర్మల, బీబమ్మ తదితరులు పాల్గొన్నారు.